# GOVERNMENT DEGREE COLLEGE

## MANCHERIAL – 504208

(Affiliated to Kakatiya University, Warangal)

Website: http://gdcts.cgg.gov.in/mancherial.edu ,e-mail: gdcmancherial.jkc@gmail.com


Date: 12.09.2022

## డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

**ఏసీసీ, న్యూస్‌టుడే:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పేర్కొన్నారు. అధ్యక్షుడు కేవీ ప్రతాప్ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి ఎమ్మెల్యే దివాకర్ రావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో స్టడీ సర్కిల్, బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో న్యాక్ బృందం పర్యటన నేపథ్యంలో కళాశాల మంచి గ్రేడ్ సాధించేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ఇటీవల డాక్టరేట్ పొందిన అధ్యాపకులు డా. డి. రామకృష్ణ, డా. ఎంవీ పట్వర్ధన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి. చక్రపాణి, ప్రధాన కార్యదర్శి శేఖర్, రాజయ్య, సదానందం, సూర్యప్రకాష్, నిరంజన్, దయానంద్, వెంకటేష్, అధ్యాపకులు శంకరయ్య, శ్రీనివాస్, ప్రేమలత, అరుణ, రాజు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



## అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామినైతా

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

మంచిర్యాల, సెప్టెంబర్ 11, నమస్తే తెలంగాణ : మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోపూర్వ విద్యార్థుల సంఘం చేపట్టిన కళాశాల అభివృద్ధి కార్యక్రమాల్లో అండగా ఉంటానని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. కళాశాలలో న్యాక్ బృందం పర్యటన సందర్భంగా ప్రముఖ న్యాయవాది కేవీ ప్రతాప్ అధ్యక్షతన ఆదివారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థి అయిన ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. విద్యార్థి దశను నెమరువేసుకున్నారు. ఈ నెల 21,22 తేదీల్లో జరిగే న్యాక్ బృందం పర్యటన సందర్భంగా పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి, వృక్షశాస్త్ర రిటైర్డ్ అధ్యాపకుడు జీవీ శేఖర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల న్యాక్ బృందం పర్యటన సందర్భంగా కళాశాల మంచి గ్రేడ్ సాధించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. సంఘం అధ్యక్షుడు కేవీ ప్రతాప్, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య మాట్లాడుతూ స్టడీ సర్కిల్, బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసి కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వీ చక్రపాణి మాట్లాడుతూ న్యాక్‌లో మంచి గ్రేడ్ కోసం పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇటీవల పీహెచ్‌డీ పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందిన ఆంగ్ల అధ్యాపకుడు డా.దూలం రామకృష్ణ, తెలుగు అధ్యాపకుడు మారెపల్లి పట్వర్ధన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సదానందం, నిరంజన్, సూర్యప్రకాశ్, వీ.దయానంద్, ఎస్.వెంకటేశ్, అధ్యాపకులు జాడి శంకరయ్య, చకినారపు శ్రీనివాస్, ఎస్.ప్రేమలత, వీ.అరుణ, రాజుమోరె, తదితరులు పాల్గొన్నారు.


OLD STUDENTS
ASSOCIATION
Reg No : 267 of 2005
MANCHERIAL
VC5V+WP4, Mancherial, Telangana 504208, India
Mancherial
Telangana
India
2022-09-11(Sun) 03:01(pm)
24°C
75°F


OLD STUDENTS
ASSOCIATION
VC5V+WP4, Mancherial, Telangana 504208, India
Mancherial
Telangana
India
2022-09-11(Sun) 02:49(pm)
24°C
75°F


OLD STUDENTS
ASSOCIATION
Reg No : 267 of 2005
MANCHERIAL
VC5V+WP4, Mancherial, Telangana 504208, India
Mancherial
Telangana
India
2022-09-11(Sun) 02:16(pm)
24°C
75°F


VC5V+WP4, Mancherial, Telangana 504208, India
Mancheriall
Telangana
India
2022-09-11(Sun) 02:05(pm)
24°C
75°F


OLD STUDENTS
ASSOCIATION
Reg No : 267 of 2005
MANCHERIAL



